# <u>Run for Anti- Corruption</u>

On 27-8-2011, Students of Marconi took rally to support Anna Hazare's Anti-corruption movement.

## అన్నాహజారేకు విద్యార్థుల మద్దతు

**ముడిమ్యాల (చేవెళ్లరూరల్):** అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న సామాజికవేత్త అన్నాహజారేకు శనివారం మధ్యాహ్నం ముడిమ్యాల పరిధిలోని ప్రజ్ఞాభారతి(మార్కోని) ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు మద్దతు పలికారు. కళాశాల నుంచి బీజాపూర్ అంతర్‌రాష్ట్ర రహదారి వరకు ర్యాలీ నిర్వహించి అవినీతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్లమెంటు సమావేశాల్లో తక్షణమే లోక్‌పాల్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్‌చేస్తు రోడ్డుపై బైఠాయించారు. అవినీతిని అరికట్టడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. ప్రభుత్వం దిగివచ్చేవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కళాశాల విద్యార్థులు నరేందర్ రెడ్డి, రఘునాథ్, వంశీ, పవన్, రాంమోహన్, కావ్య, స్నేహ, జయ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో పోలీసులు విద్యార్థులకు సముదాయించి ఆందోళన విరమింపజేశారు.



చేవెళ్లలో విద్యార్థుల ధర్నా